శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# రాష్ట్రంలో వైద్య ఆరోగ్యానికి పెద్దపీట



**పొదలకూరు మే 25 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు వైద్యం అందించే విషయంలో పెద్ద పీట వేశారని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో వైద్యానికి వైద్యుల కొరత ఎక్కువగా ఉందని కాని ఆంధ్రప్రదేశ్‌లో వైద్యాధికారులు మందులు,సిబ్బందిని నియమించడంలో వైద్యసేవలు అందిచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రప్రమదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో గురువారం ఆయన డిజిటల్ ఎక్సరే మిషన్‌ను బ్లెడ్ యూనిట్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 46 లక్షల రూపాయాల వ్యయంతో నూతన పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి ఆరోగ్యానికి పాలన చేపట్టినప్పటి నుండి పెద్ద పీట వేశారని అన్నారు.అందుకే దేశంలో వైద్యుల కొరత ఉన్నా రాష్ట్రంలో ఏజన్సీ ప్రాంతాలలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.ఆయన ఆరోగ్యశ్రీ పథకాలు తీసుకొని వచ్చారని తెలిపారు.గతంలో వైద్యుల కొరత ఎక్కువగా ఉండేదని తన దగ్గరకు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చేవని ప్రస్తుతం అటువంటి సమస్యలేదని అన్నారు.పొదలకూరు ఆరోగ్య సామాజికి కేంద్రంలో అన్ని వైద్యపరికరాలు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని పరిపూర్ణంగా వైద్యసేవలు అందించేందుకు సామాజిక కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు.పొదలకూరు సామాజిక ఆరోగ్యకేంద్రంలో త్వరలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పొదలకూరు వైద్యశాల అభివృద్ధికి ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని ఎంతో సహకరించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం పొదలకూరు సామాజిక ఆరోగ్యకేంద్రంలో కార్పోరేటు స్థాయిలో వైద్యసౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.పొదలకూరు పట్టణంలో సామాజిక కేంద్రం ఆద్వర్యంలో మార్చురి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తెలుగుదేశం హయాంలో ఆరోగ్యసేవలు,ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయ్యాయని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో వైద్యులను సిబ్బందిని ఆరోగ్యకేంద్రాలలో విలువైన వైద్యపరికరాలను అందించడంలో చాలా ప్రాధాన్యత నిస్తున్నారని వీటిని ఉపయోగించుకొని వైద్యాధికారులు సిబ్బంది సహకారంతో రోగులకు విలువైన సేవలు అందుతున్నాయని అన్నారు.పొదలకూరు పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ పద్మావతి ఆమె కార్యాలయ సిబ్బందితో పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో పొదలకూరు మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ అప్లికేషన్లు త్వరితగతిన పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మే25, ప్రభాతవార్త** లేఅవుట్ క్రమబద్ధీకర పథకం(ఎల్.ఆర్.ఎస్) అమలుకు నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలని,అప్లికేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ వార్డు ప్రణాళిక కార్యదర్శులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు.గురువారం కార్పొరేషన్‌లోని ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో నగర పాలక సంసథ పట్టణ ప్రణాళిక విభాగం,వార్డు సచివాలయ ప్రణాళికా కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకంపై భూమి యజమానులకు అవగాహన పెంచి,పథకం అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ ప్యాట్రన్స్,అప్లికేషన్‌లను డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారి నిర్ధేశాల మేరకు సమీక్షించి జూన్ చివరి నెలలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.జీవో నెంబర్ 10 08.01.2020 ప్రకారం నగరంలో మొత్తం 387అనధికార లే అవుట్స్‌ను గుర్తించి ఎల్ఆర్ఎస్ స్కీమ్ నందు లేఅవుట్ పాటర్న్లు తయారుచేసి డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారికి పంపగా అందులో 160పాటర్న్స్ అప్రూవల్ కాబడి,249అప్లికేషన్ మంజూరు చేసి ఉన్నారని తెలిపారు.25లేఅవుట్ పాటర్న్స్ తిరస్కరించబడి, 203 లేఅవుట్ పాటర్న్స్ అనుమతుల కొరకు సంబంధిత అధికారులకు పంపించబడి ఉన్నారని వివరించారు.స్పందన వేదికలో అందుకున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి,ఎండార్స్మెంట్ ను చేతిరాతలతో కాకుండా టైపింగ్ చేసి ఆన్లైన్ చేయాలని సూచించారు.ఫిర్యాదుల పరిష్కారంలో ఎమైనా సమస్యలు ఉంటే తనను నేరుగా కలుసుకుని సూచనలు పొందాలని కమిషనర్ కార్యదర్శులకు తెలిపారు.జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పథకంలో భాగంగా వార్డుల పరిధిలోని అసెస్మెంట్ లను రీసర్వే చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని,కమిషనర్,డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాలను అనుసరించి రీసర్వే పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.అనుమతులు లేని కట్టడాల నిర్మాణాన్ని తొలదశలోనే గుర్తించి అడ్డుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.అదేవిధంగా భవన నిర్మాణ సామాగ్రి,పాతభవనాలను కూల్చిన శిధిలాలు వీధులు,రోడ్లను ఆక్రమించుకుని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పర్యవేక్షించాలని సూచించారు.రోడ్లపై అక్రమంగా భవన నిర్మాణ సామా నరగి కమినిస్తే నోటీసులు జారీచేసి అపరాధ రుసుము వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలకసంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు,వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు పాల్గొన్నారు.

## సింగనపల్లిలో గడపగడపకు మనప్రభుత్వం



**మర్రిపాడు,మే25ప్రభాతవార్త:** మండలంలోని సింగనపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రామన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు , వైసిపి నాయకులతో కలసి ప్రారంభించారు. సచివాలయంలో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2వేల నివాసాలకు ఒక సచివాలయాన్ని , రైతు భరోసాకేంద్రాన్ని , విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు గ్రామస్తులు తమకు జగనన్న ఇళ్ళ పథకం కేటాయించిన ఇంటి స్థలాలు గ్రామానికి దూరంగా ఉన్నాయంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సమస్యను అధికారులతో చరి ంచచారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీశ్రీనివాసులునాయుడు ,జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మెన్ సోమల మాధవరెడ్డి, బూదవాడ సొసైటీ చైర్మెన్ సుబ్బారెడ్డి, కన్వీనర్ సుబ్బిరెడ్డి, సర్పంచ్ గత, బూదవాడ మాజీ సర్పంచ్ ముట్టుకుందు లక్ష్మీరెడ్డి , వైసిపి యువ నాయకులు ఖేతబోయిన రమేష్, కోనంకి శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, కాశీరెడ్డి, కటకం నర్సింహారావ్, ఒంగోలు శ్రీనివాసులురెడ్డి, మౌలాలి, గంగినేని బాబు, సిద్దారెడ్డి, చంద్రా నారాయణస్వామి, పిచ్చిరెడ్డి, జి.కృష్ణారెడ్డి, వైసిపి ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## పొలాలకు మీటర్లు బిగిస్తే ఆందోళనకు దిగుతాం

**ఉదయగిరి మే 25 ప్రభాతవార్త** మండలంలోని బార్ అసోసియేషన్ మీటింగ్‌లో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అద్యక్షులు సందిరెడ్డి రామారావు ప్రతిక ప్రకటన విడుదల చేశారు.ఈ సంద´ర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల మీద కక్షపూరిత దూరణితో వ్యవహారిస్తుందని మండిపడ్డారు. తెలు గుదేశం పార్టీ చేసిన ఆందోళనల నేపద్యంలో రైతులకు పంట పొలాల మీటర్లు బిగించే కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేసి మరలా పొలాలకు కరెంటు మీటర్లు బిగించే కార్యక్రమం మొదలు పెట్టిందని విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక రైతులకు సరైన గిడ్డంగి సదుపాయాలు లేక,తెచ్చిన అప్పులు కట్టుకోలేని పరిస్థితులలో రైతులు ఆత్మహత్యలకు పాలుపడుతుంటే వారి మెడకు ఉరితాడు బిగించే విధంగా జగన్ ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఆయన దుయ్యబట్టారు.

# జీజీహెచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే25,ప్రభాతవార్త** నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ హరినారాయణన్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల మెరుగుదలకు కావలసిన చర్యలపై సూపరిండెంట్,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్,ఏపీఎంఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ గురువారం తన ఛాంబర్‌లో చర్చించారు.ప్రభుత్వ వైద్యశాలలో మరమత్తులకు గురైన లిఫ్టులు,ఏసీలు,సత్వరమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకు రావడంతో పాటు యాన్యువల్ మెయింటినెన్స్ కూడా తీసుకోవాలన్నారు.అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని వెంటనే పనులు మొదలుపెట్టాలని సూచించారు.త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని సూపరిండెంట్ తెలియజేయగా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని న ా చి ం చా ం ు . ఎ క్స్ ్ ం ల్ పవన్‌సప్లై,ఫ్రీజర్లు,ఫ్యాన్లు,ఇంటర్నెట్ , ఇంకా ఎమైనా అత్యవసరమైన అవసరాలుంటే అనుమతి తీసుకుని పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ వి.సిద్ధా నాయక్,వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ,ఏపీఎంఐడిసి ఇంజనీర్లు పాల్గొన్నారు.

# బాధిత రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు కృషి



**ఆత్మకూరు,మే25ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు పంట బ్యారన్లు అగ్నిప్రమాదానికి గురై లక్షల రూపాయల నష్టం వాటిల్లిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కారణంతో అగ్నిప్ర మాదానికి గురై పొగాకు బ్యారన్లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. అనంతరం సంబంధిత అధికారులతో బాధిత రైతులకు రెవెన్యూ , అగ్నిమాపక శాఖల ద్వారా అందజేయాల్సిన క్లియరెన్స్ సర్టిఫికేట్లు వెంటనే అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాధిత రైతులు చెరుకూరు కామాక్షయ్య , హజరత్తయ్యలకు ఒకొ ్కక్కరికి లక్షరూపాయలు తన సొంత నిధులను అందజేశారు. ప్రభుత్వం ద్వారా అందాల్సి నష్టపరిహారం కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# జంగాలదొరువులో దాహం... దాహం



**సంగం మే 25 ప్రభాతవార్త** సంగం మండలం పెరమన పంచాయితీ పరిధిలోని జంగాలదొరువు గ్రామంలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతు త్రాగునీరు కలుషితమై త్రాగడానికి చాలా ఇబ్బందిగా ఉందని వారు వాపోయారు.వాటర్ ప్లాంట్ రిఫేరేలో ఉందని దానిని రిపేరు చేయమని కోరినా అదికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోయారు. జంగాలదొరువు గ్రామంలో డిపిఎస్ స్కీంలో ఒక మోటార్ మాత్రమే ఉంది.అది చెడిపోతే దానిని తిరిగి బాగుచేసేంత వరకు త్రాగునీటి కోసం మరోక ప్రత్యామ్నం లేదని వారు తెలిపారు.ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు.శాసనసభ్యులు స్పందించి జంగాలదొరువులో వాటర్‌ప్లాంట్ పునురుద్ధరించి త్రాగునీటి సమస్యను తీర్చాలని వారు కోరారు.


# అక్రమంగా తరలిపోతున్న కలప





**వింజమూరు,మే25ప్రభాతవార్త:** వింజమూరు పాతూరు చెరువులో లక్షలు విలువచేసే కలపను అక్రమంగా తరలిస్తుండడం జరుగుతోంది. ఈతతంగమంతా ఇరిగేషన్ కార్యాలయం వెనుకవైపునే ఉన్న పాతూరుచెరువులో కర్రను కొంతమంది గడిచిన వారం రోజులుగా పెద్ద ఎత్తున నరికివేస్తు ట్రాక్టర్లతో వేరే ప్రాంతానికి తరలించి విక్రయిస్తున్నారని అయినా అధికారులు పట్టించుకోవడం లేదని చెరువు సమీపంలోని కాలనీవాసులు వాపోతున్నారు. చెరువులోని అక్రమ మట్టితరలింపు , చెట్లు విక్రయాలు యధేచ్ఛగా జరుగుతున్నా సబ్‌డివిజన్‌స్థాయి అధికారి అండదండలతో ఈతతంగమంతా జరుగుతుందని బహిరంగంగానే ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమాల గురించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళితే హడావిడిగా పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపడతామంటూ చెబుతూ ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తుంటారన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అమ్ముకుంటున్నారని విమర్శలు విన్పిస్తున్నాయి. అయినా సంబంధిత అధికారికి చీమ కుట్టినట్టుకూడా లేదు. బహిరంగ వేలం నిర్వహించి చెరువులోని కలపను విక్రయించారే తప్ప అధికారులే ముడుపుల మత్తులో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండలంలో చర్చనీయాంశంగా మారింది. పాతూరు చెరువులోని చెట్లు నరకడం వింజమూరులోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డిఇగా ఉన్న అధికారి గతంలో కడప సబ్‌డివిజన్ పరిధిలో క్వాలిటీకంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్నారని రెండు సంవత్సరాల క్రితం తనకున్న రాజకీయ అండదండలతో వింజమూరు సబ్‌డివిజన్‌కు ఇన్‌చార్జ్ గా వచ్చారని, ఈయన నియామకం కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని సంబంధిత శాఖ అధికారులు చర్చించుకుంటున్నారు. ఈ అధికారి విధులు చేపట్టినప్పటి నుండి వివాదస్పద నిర్ణయాలు తీసుకుంటూ కిందిస్థాయి అధికారులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుండెమడకల కావేరి వాగు షెట్టర్లు, ఇతర సామాగ్రిని చెరువు అధ్యక్షుని కార్యాలయానికి చేర్చినప్పటికీ అందులో విలువైన సామాన్లు మాయం కావడంతో పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఆఅధికారిపై ఎలాంటి విచారణ చేపట్టకపోవడంతో అధికారి ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబంధిత అధికారిపై సమగ్రంగా విచారణ జరిపి ఈ అధికారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జరిగిన అవినీతిపై నిగ్గుతేల్చి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కాగా ఈ విషయం పలు సామాజిక మాధ్యమాల్లో అక్రమ కలప తరలింపుపై ఫోటోలు, వీడియోలు చక్కర్లు కొట్టడంతో సాయంత్రం ఇరిగేషన్ ఎఇ పోలీసులకు కలప ను అక్రమంగా తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# పేదల ఇంటి వద్దచేసే వైద్యంపై ప్రత్యేక దృష్టి



**నెల్లూరు కార్పొరేషన్,మే25,ప్రభాతవార్త** పేదల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ పథకంపై కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని సిఎస్ సూచించారు.ఫ్యామిలీ డాక్టర్ సమీక్షలో జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ అమలుతీరును జిల్లాలో కొన్ని గ్రామాలను సందర్శించి పరిశీలన చేయడం జరిగిందని,టెలి,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోజూ సమీక్ష చేస్తూ వైద్యాధికారులకు సూచనలు,సలహాలు ఇస్తూ పటిష్టంగా పథకాన్ని చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని సి.యస్‌కు కలెక్టర్ వివరించారు.ఫ్యామిలీ డాక్టర్ అమలులో ఏవైనా లోపాలు ఉంటే అధిగమించి ఇంకా ప్రజలకు మెరుగైనన సేవలందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ హరినారాయణన్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ వైయస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ విలేజ్ క్లీనిక్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు తెరిచే నాటికి పిల్లలకు పాఠ్యపుస్తకాలు,వర్క్‌బుక్స్,బ్యాగ్‌లు,బూట్లు,బెల్ట్ అందే విధంగా ఇప్పటి నుండి చర్యలు తీసుకోవలని సూచించారు.అంగన్వాడీల ద్వారా ఇచ్చే పదిరకాల ఆహార వస్తువులు కలిగిన కిట్‌లను జూలై1 నుంచి ఇవ్వాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉందని దీనిపై ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్,డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు రైల్వే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్

**బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో శుక్రవారం రైల్వే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని విజయవాడ రైల్వే ఎడిఆర్‌యం శ్రీకాంత్ తెలిపారు. ఆకస్మికంగా రైలు ప్రమాదాలు సంభవించినప్పుడు రైల్వే కార్మికులు విపత్తుల నుండి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే విషయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు



**బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలలో పనిచేసే సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి హెచ్చరించారు. బోగోలు మేజర్ పంచాయతీలోని 1,2,3 సచివాలయాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ రూపొందించిన గైడ్‌లైన్స్ ప్రకారం సిబ్బంది డ్రస్ కోడ్, వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితా ప్రదర్శన, సిబ్బంది హాజరు, స్పందన వంటి అంశాలపై ఆమె తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. ఎలాంటి కారణాలు లేకుండా సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

## పిల్లల సంరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి




**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డాక్టర్ సి. యామిని ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి తెలిపారు . కోవూరు మండలం గుమ్మలదిబ్బ కొత్త కాలనీలో గురువారం అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తప్పిపోయిన , అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. పిల్లలను చదివించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు న్యాయసేవాధికార సంస్థను సంప్రదిస్తే అటువంటి వారిని మంచి పాఠశాలలో చేర్పించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పెద్దవారి కోసం న్యాయసహాయం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కోర్టు ఖర్చులను భరించలేని సాధారణ ప్రజలకు కూడా తమవంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. కేవలం నిరక్షరాస్యత, సామాజికంగానూ , ఆర్థికంగానూ వెనుకబాటు తనం , మొదలగు కారణాలతో పౌరునికి న్యాయపాలన అందుబాటులో లేదన్నారు. 39వ రాజ్యాంగ అధికరణ ప్రకారం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ఉచిత న్యాయసహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987వ సంవత్సరంలో న్యాయ సేవాదికార సంస్థ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల కార్మికుల వ్యవస్థ నిషేదం, హిందూ మ్యారేజ్ యాక్ట్ గురించి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ ఎల్‌వీకేఎస్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో శ్రీహరి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గీతారాణి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామ రెవెన్యూ అధికారి సుభాషిణి, పారా లీగల్ వాలంటీర్ పి. వేణుగోపాల్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

## సాయినాథునికి ప్రత్యేక పూజలు



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా ప్రవీణ్



**నెల్లూరు మే 5, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా చిలకా.ప్రవీణ్‌ను నియమిం చినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ గురువారం ఆపార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం నుండి వెలువడిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరు మే 25, ప్రభాతవార్త-వైద్యం** దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న పలు రకాల ఉద్యోగాల నోటిఫికేషన్‌కి సంబంధించి ఉద్యోగ నియామకాల ఫైనల్ మెరిట్ జాబితాను విడుదల చేయడం జరిగిందని, ఇతర వివరముల కోసం ఎస్పీఎస్‌ఆర్‌నెల్లూ రు.ఏపీ. జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంటు అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి గురువారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముసునూరు బాలాజీనగర్‌లో రెండు ఇళ్ళల్లో భారీ చోరీలు



**కావలి, మే 25 ప్రభాతవార్త** కావలి ముసునూరు బాలాజీనగర్‌లో రెండు ఇళ్ళల్లో దొంగలు జొరబడి భారీగా నగలు, వెండి అపహరించి పోలీసులకు మరోసారి సవాళ్లు విసిరారు. ఈ రెండు ఇళ్ళల్లో దాదాపు 18 లక్షల రూపాయలు విలువ కల్గిన బంగారు నగలు, వెండి దొంగలు అపహరించారు. ఇళ్ళ తాళాలు పగులగొట్టి ఇళ్ళల్లోకి ప్రవేశించి దుండగులు చోరీ చేశారు. బాలాజీనగర్‌లో మిద్దెపై నివసిస్తున్న జ్యోతిలత, క్రింద ఇంట్లో నివసిస్తున్న రాజేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు వుంటున్నారు. ఈ రెండు ఇళ్లకు తాళాలు వేసి వుండటంతో దొంగలు జొరబడి నగలు చోరీ చేశారన్న ఫిర్యాదు గురువారం పోలీసులకు అందింది. దీంతో పోలీసులు సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. వివరాలు సేకరించారు. మిద్దెపైన జ్యోతిలత నివాసంలో 15 సవర్ల తూకం కల్గిన బంగారు నగలు, రెండున్నర కేజి వెండి దొంగిలించినట్లు సమాచారం. దాదాపు 8 లక్షల విలువ కల్గిన సొత్తు అపహరించారు. అలాగే క్రింద ఇంట్లో నివసిస్తున్న రాజేష్‌రెడ్డి నివాసంలో దాదాపు 20 సవర్ల తూకం కల్గిన పది లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలు దొంగలు దొంగిలించారు. ఈ భారీ చోరీల వార్త గురువారం రాత్రి దావాలనంలా వ్యాపించడంతో ఆ ప్రాంత ప్రజలు భీతిల్లిపోయారు. క్లూస్‌టీం పోలీసులు వస్తున్నట్లు పోలీసులు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్దేశించిన వేళలు పాటించాలి



**గంగవరం(కోవూరు,) మే 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని పూరిస్థాయిలో అవగాహన చేసుకుని క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని ఈవోపీఆర్డీ కల్పన తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం, గంగవరం గ్రామ పంచాయతీలను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి కేటాయించిన విధులు , బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపేలా ఉద్యోగులు దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కరుణ ఉన్నారు.

## కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు నాశిరకం రోడ్డు




**నెల్లూరు మే 25, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ నాయకులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాశిరకం రోడ్డు వేశారని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తెల.శ్రీనివాసులు, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు సుజయ్‌బాబులు ఆరోపించారు. నగరంలోని స్థానిక పప్పులవీధిలో దాదాపు రూ.35లక్షలతో గత నాలుగు నెలల క్రితం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అత్యంత నాశిరకంగా వైసీపీ నాయకులు సిసిరోడ్డును నిర్మించడం జరిగిందని శ్రీనివాసులు, సుజయ్‌బాబులు పేర్కొన్నారు. నిత్యం ఆ ప్రాంతం ఎంతో రద్దీగా ఉంటుందని అలాంటి రోడ్డును బూడిదతో వేయడంతో ఆ రోడ్డు నేడు గుంతలమయం అయిందని వారు మండిపడ్డారు. బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులు, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పదే పదే అవినీతి రహిత పాలన అందిస్తామని చేప్పే అనిల్‌కి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కాంట్రాక్టర్, అవినీతికి పాల్పడిన అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జనార్ధన్‌రెడ్డి కాలనీ సమీపంలో జగనన్న కాలనీ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న ఇళ్ళలో జరుగుతున్న అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గుత్తా. అశోక్‌నాయుడు, బిజేపీ స్టోన్ హౌస్ పేట ప్రధాన కార్యదర్శులు రమణమూర్తి, శ్రీధర్, ప్రసన్న, ఫణిరాజు, పొట్లూరి.శ్రీనివాసులు, మస్తానయ్య, మారం.కృష్ణ, నరేష్, రత్నంనాయుడు, మదన్, కొండయ్య, ప్రసాద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహానాడు సభకు తరలి రావాలి



**వెంకటాచలం మే 25 ప్రభాతవార్త** ఈనెల 27,28వ తేదిలో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు సభను విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ సూచించారు.మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సారధ్యంలో జరుగు మహానాడుకు సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇన్‌చార్జీలు బూత్ కన్వీనర్లు ,వెంకటాచలం మండలంలోని అన్ని పంచాయతీలోని టిడిపి కార్యకర్తలు పాల్గోన్ని విజయవంతం చేయాలన్ని కోరారు.

## జగనన్న కాలనీలను త్వరితగతిన పూర్తి చేయాలి



**వెంకటాచలం మే 25 ప్రభాతవార్త** జగనన్న కాలనీలోని మంజూరైన గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌చార్జీ డిపిఓ వెంకటాచలం ఎంపీడివో సుస్మితరెడ్డి సూచించారు .వెంకటాచలం మండల పరిషత్ కార్యలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు,వేల్ఫేర్ అసిస్టెంట్‌లు, పంచాయతీ సెక్రటరీలతో హౌసింగ్ ఏఈల తో గురువారం సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ నిర్దేచించిన సమయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు జగనన్న కాలనీలోని గృహ నిర్మానాలు పూర్తి చేయించాలని తెలిపారు.ప్రభుత్వ నుంచి పోదుపు ద్వారా అందిస్తున్న 35000,రూ వెంటనే మంజూరు చేయాలని సూచించారు.పనులు పూర్తి చేసి నిర్మాణాలకు వెంటనే బిల్లులు మంజూరు చేయలని హౌసింగ్ శిబ్బందికి సూచించారు.ఇసుక సిమెంట్ స్టీల్ ప్రభుత్వ అందజేస్తుని లబ్దిదారులు సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవలన్నారు. హౌసింగ్ డిఈ వరప్రసాద్,ఏఈ వెంకటేశ్వర్లు,ఎపిఎంఅనిల,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పంచాయతీ సెక్రటరీలు పాల్గోన్నారు..

## సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్



**వింజమూరు,మే25ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని పలు సచివాలయాల్లో గురువారం ఆధార్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యర్రబల్లిపాళెం -4 సచివాలయం, చాకలికొండ సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆధార్‌కు సంబంధించిన సర్వీసులు , కొత్తగా ఆధార్ కార్డు నందు పేర్లు నమోదు , చిరునామాల మార్పు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం , వేలిముద్రల అప్‌డేట్, డాక్యుమెంట్ అప్‌డేట్ తదితర సేవలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అబ్దుల్‌బాషా, నాగేశ్వరరావ్, డిజిటల్ అసిస్టెంట్ నాగమణి, పంచాయతీ సెక్రటరీ ఎం.సందీప్, వెల్ఫేర్ అసిస్టెంట్ పుల్లమ రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో ఘనంగా చిరంజీవిరెడ్డి జన్మదిన వేడుకలు



కలిగిరి, మే25, ప్రభాతవార్త; రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి జన్మదిన వేడుకలు కలిగిరి మండలంలో గురువారం ఘనంగాజరిగాయి. చిరంజీవిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు,చిరంజీవిరెడ్డి అభిమానులు పెద్దఎత్తున జన్మదిన వేడుకలుజరుపుకున్నారు.కొందరు నాయకులు కార్యకర్తలు చిరంజీవిరెడ్డిఇంటికివెళ్లి పుట్టిన రోజు శుబాకాంక్షలు తెలుపగా, మరికొంతమంది ఆయాప్రాంతాలలో వివిధరకాలుగాఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.మండల కేంద్రమైన కలిగిరిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వైయస్ విగ్రహానికి పూలమాలువేసి ముందుగానివాళులు అర్పించారు. అనంతరం చిరంజీవిరెడ్డిపేరుతో తయారుచేసిన బారీ కేక్ కట్‌చేసి అక్కడ ఉన్నవారందరికీ పంచి పెట్టారు.అనంతరం మజ్జిగ పంపిణీ,స్వీట్లపంపిణీచేసివారి ఆనందాన్ని పంచుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా అందరిలో ఒదిగిఉండే లక్షణాలు కొందరిలోనే ఉంటాయని అలాంటివ్యక్తుల్లో చిరంజీవిరెడ్డి ఒకరన్నారు.అందుకనే ఈనాడు తమ నాయకుడుకు ఈస్తాయిలో అబిమానులు ఉండడం ఘర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెట్టుకూరి క్రిష్ణ, మాలేపాటి వెంకి,వైసతీష్‌బాబు,కావలి ముస్తాపురం సర్పంచి పోలవరపు సుబ్బానాయుడు, అంబటి మాల్యాద్రి,సుబ్బారెడ్డి, కొండారెడ్డి,పొన్నం నాగేశ్వరరావు రాజుపాళెం క్రిష్ణారెడ్డి, కోటేశ్వరరావు,చిన్నపరెడ్డి ,బాషా , దూబగుంట సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరులో నూతన కేఫ్‌ను ప్రారంభించిన మాలేపాటి



**కావలి, మే 25 ప్రభాతవార్త** కావలి ముసునూరులో జంపాని వినోద్ నూతనంగా ఏర్పాటు చేసిన నూతన కేఫ్‌ను టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్‌గౌడ్ బావమరిది జంపాని వినోద్ ముసునూరులో నూతనంగా కేఫ్‌ను ప్రారంభించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఎవరో వస్తారు,ఏదో చేస్తారని నిరీక్షించకుండా స్వశక్తితో నూతన కేఫ్‌ను ప్రారంభించడం శుభపరిణామమన్నారు. యువకుడు జంపాని వినోద్ ఏర్పాటు చేసిన ఈ కేఫ్ దినదినాభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలని మాలేపాటి ఆశీర్వదించారు. కేఫ్ యజమాని జంపాని వినోద్ మాలేపాటిని దుశ్సాలువతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మాలేపాటి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, కావలి పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, తుమ్మలపెంట గ్రామ పార్టీ అధ్యక్షులు వాయిల మస్తాన్, టిడిపి నేతలు సోమయ్యగారి రమణ, జంపాని శ్రీనివాసులు, పులి రమేష్ యాదవ్, సింగమనేని హరిబాబు, మౌలాలి, గంగినేని సురేంద్ర, కట్టా కళ్యాణ్, పచ్చా శ్రీకాంత్, శ్రీహరి, శ్రీనివాసులు, మురళి, పొట్టయ్యలు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం



**రాపూరు,మే25ప్రభాతవార్త** చిన్ననాటి స్నేహితుని జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని గురువారం రాపూరులో స్నేహహస్తం పౌండేషన్ ద్వారా వారి స్నేహితులు నిర్వహించారు. రాపూరుకు చెందిన పి. ప్రసాద్ సుమారు 15 సంవత్సరాల కిందటమరణించారు. ఆయన జ్ఞాపకార్థం ఆయన స్నేహితులైన వ్యా యామ ఉపాధ్యాయుడు రేవూరు సుధాకర్,ఉపాధ్యాయుడు బాలప్రసాద్‌లు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమతో ఆనందంగా గడిపిన తమ స్నేహితుడి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## స్వాతంత్ర్య పోరాటయోధుల స్ఫూర్తితో దేశ భక్తి పెంపొందించుకోవాలి



**రాపూరు,మే25ప్రభాతవార్త** స్వాతంత్ర సమర యోధుల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తిని పెం పోందించుకోవాలని రాపూరు గ్రంధాలయ అధికారిణిధనమ్మ కోరారు. వేసవి శిక్షణా తం గుతులలో బాగంగా గురువారం విద్యార్థులకు స్వాతంత్రం కోసం పోరాడిన వీరులచరిత్ర గాధలనూ ఆమె విద్యార్థులకు వివరించారు. ఎంతో మంది నాడు ఉద్యమాలు,పోరాటాలు చేసి సాధిస్తే ఈ రోజుఆ స్వాతంత్ర ఫలాలను మనకు అనుభ విస్తున్నామన్నారు. ప్రతి విద్యా ర్ధి వారిని గుర్తుకు తెచ్చుకోని దేశం పట్ల భక్తి, భావాలు కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్యార్థులు వున్నారు.

## కాకర్ల సేవలు అభినందనీయం



**సీతారామపురం మే 24 ప్రభాతవార్త** కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ రూపొందించిన సంజీవిని ఆరోగ్యరథం నియోజకవర్గం ప్రజలకు ఎంతో గానో ఉపయోపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 13 వ రోజు సంజీవిని ఆరోగ్యరథం సీతారామపురంలోని బసినేనిపల్లి హైస్కూల్ వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్యసేవలు అందించడం జరిగింది. 116 మంది గ్రామస్తులు డాక్టర్‌ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. మరియు 58 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అలాగే కాకర్ల సురేష్ నియోజకర్గంలోని పేద ప్రజలకొరకు ఏర్పాటు చేసిన అన్నాక్యాంటిన్ మజ్జిగ చలివేంద్రంలు నియోజకర్గం ప్రజకలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో తిరుకా వెంకటేశ్వర్లు,మాజీ జడ్‌పిటిసి కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, జి.విజయ్, అంబవరపు రమణారెడ్డి,గంపా రమణయ్య, కానాల సుబ్బయ్య, గ్రామస్తులు పాల్గోన్నారు.

## మహానాడుకు వేలాదిగా తరలిరండి



**ఉదయగిరి మే 25 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని చెంచలబాబు అతిధి గృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చెంచలబా బు యాదవ్ విలేఖర్ల సమావేశం నిర్వ హిం చా రు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈనెల 27,28 తేదిలలో రాజమండ్రి నగరంలో జరిగే తెలుగుదేశం మహానాడుకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఎన్నికలకు పది నెలలు ముందు జరిగే ఈ మహానాడుకు అత్యంత ప్రాధాన్యత కలదని రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు స్వచ్చంధంగా తరలి వచ్చి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వారు కోరారు. 2024లో వచ్చే ఎన్నికలలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సం పూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ఇందుకు తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచే యాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మండల కన్వీనర్ బయ్యన్న, సుమన్,అంబటి కొత్తపల్లి రమ ణారెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## జొన్నవాడ సచివాలయాన్ని తనీఖి చేసిన ఎంపిడిఒ



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ సచివాలయాన్ని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఎంపిడిఒ నరసింహరావు సంయుక్తంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సర్వీసులు ప్రజలకు తెలియజేయాలని ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. సమయపాలన ,నూరుశాతం హాజరు ఉండాలని ఆయన సూచించారు. వాలింటర్లు తమ పరిధిలోని ఇండ్లలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్క డ్రస్ కోడు పాటించాలని చెప్పారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు ప్రజలందరికి అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్,నియోజకవర్గంలో శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన సూచించారు. అదే విధంగా 25,26,27,30,31 తేదిలలో ఆధార్‌కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.చిన్నపిల్లలు బయోమెట్రిక్ పడని వారు తప్పక వినియోగించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో సచివాలయంసిబ్బంది.వాలింటర్లు పాల్గోన్నారు.

## వైసిపి నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా
## మహానాడును దిగ్విజయం చేస్తాం



కావలి, మే 25 ప్రభాతవార్త వైసిపి నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాజమండ్రిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ద్విగ్విజయం చేస్తామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు తెలిపారు. గురువారం కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి మాట్లాడారు. ఈ నెల 27,28 తేదిలలో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి బస్సులు కావాలని కావలి ఆర్టీసి డియంను కలవడం జరిగిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించలేకపోతున్నామని ఆర్టీసి డియం చెప్పడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరే ఇందుకు నిదర్శనమన్నారు. సైకో ఆలోచనలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేశారని మాలపాటి దుయ్యబట్టారు. వైసిపి చేస్తున్న దారుణాలు ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే వారికి బుద్ధిచెబుతారని హెచ్చరించారు. రాజమండ్రి మహానాడుకు టిడిపి నేతల్ని వెళ్లనీయకుండా అడ్డుకునేందుకు వైసిపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మహానాడు మాత్రం ఊహించని రీతిలో విజయవంతమవుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు బస్సులలో, రైళ్లల్లో, కార్లలో, బండ్లపైన రకరకాల మార్గాలలో రాజమండ్రిలో జరిగే మహానాడుకు చేరుకుంటారన్నారు. ఇటీవల కావలికి వచ్చిన సియం జగన్‌రెడ్డి ఆనాడు దినపత్రికలలో వచ్చిన వార్తలను ఆయన చదవలేదా, చదివి కూడా ఇక్కడ గ్రావెల్ మాఫియాకు ఎందుకు అడ్డుకట్ట వేయలేదో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు తమ పద్ధతులు మార్చుకొని అక్రమ మైనింగ్‌కు వెంటనే స్వస్తి చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, దామా మాల్యాద్రినాయుడు, తిరుమలరావు, చిమ్మిలి మార్కండేయులు, పులి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు ఆర్టీసి బస్సుల సౌకర్యాన్ని కల్పించాలి



కావలి, మే 25 ప్రభాతవార్త రాజమండ్రిలో ఈ నెల 27,28 తేదిలలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఆర్టీసి బస్సుల సౌకర్యం కల్పించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులను టిడిపి నేతలతో కలిశారు. బస్సులు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. కావలి ఆర్టీసి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినా జగన్ ప్రభుత్వం బస్సులు ఇవ్వవద్దని ఉత్తర్వులు ఇచ్చినట్లు సంకేతాలు వచ్చాయన్నారు. వైసిపి పార్టీ నిరంకుశ వైఖరిని విడనాడాలన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, అడ్డంకులు సృష్టించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు వాటిని తిప్పికొట్టి మహానాడును జనసంద్రంగా మార్చి విజయవంతం చేస్తామని మాలేపాటి ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, పోతుగంటి శ్రీకాంత్, గొట్టిపాటి రాము, మంచాల ప్రసాద్, తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'సాగరం' వసతిగృహ విద్యార్థికి రాష్ట్రస్థాయి ప్రతిభ

అనంతసాగరం,మే25ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని బిసి బాలుర వసతిగృహంలో చదువుతున్న షేక్ నాయబ్ 10వ తరగతి పరిక్షల్లో 600లకు 575మార్కులు సాధించాడు. ఈసందర్భంగా నాయబ్ రాష్ట్ర స్థాయి లో ఏడవ ర్యాంక్ సాధించడంతో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఎస్.కె.నాయబ్‌ను బిసి సంక్షేమ శాఖ మంత్రి సి.హెచ్.వేణుగోపాల్‌కృష్ణ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎబిసిడబ్ల్యుఒ ఎం.శ్రీదేవి, అనంతసాగరం సంక్షేమాధికారిణి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు బ్రేక్- ఐదు ట్రాక్టర్లు సీజ్



కోవూరు, మే 25 ప్రభాతవార్త : కోవూరు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ముందస్తు అనుమతులు లే కుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లను గురువారం తెల్లవా రు జామున కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వ రరావు ఆకస్మిక దాడులు చేసి ఈ వాహ నాలను సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఇసుక తరలించే ట్రాక్టర్ల ముందు జగనన్న లేఅవుట్లకు రవాణా చేసే వాహనమని ఒక స్లిప్పు ఏర్పాటు చేసుకుని తద్వారా అక్రమంగా ఇసుకను యథే చ్ఛగా తరలిస్తున్నారు. ఎట్టకేలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై పోలీస్‌శాఖ దృష్టి సారిం చడంతో ఇసుక మాఫియా గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పేరుకు జగనన్న లేఅవుట్లకు రవాణా చేసే వాహనమని బోర్డు పెట్టుకుని తమ ఇష్టానుసారంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ పబ్బం గడుపు తున్నారు. ముఖ్యంగా జమ్మిపాలెం లోని ఇసుక రీచ్ నుంచి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ అక్రమ రవాణా కొనసాగుతోంది. ఎట్టకేలకు వీటిపై పోలీస్‌శాఖ దృష్టి సారించడం పట్ల ప్రస్తుతం అక్రమ రవాణాకు తెర పడింది. ఇటీవల ఈ ఇసుక అక్రమ రవాణాపై జనసేన నాయకులు జమ్మిపాలెం రీచ్‌ను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు చేపట్టడం పట్ల జనసేన నాయకులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాటిలైట్ ల్యాబ్‌ను ప్రారంభించిన లుపిన్

**నెల్లూరు,మే26 ప్రభాతవార్త-విద్య** అంతరా్జతీయంగా ప్రఖ్యాతిగాంచిన లుపిన్ లిమిటెడ్ రాష్ట్రంలో తమ కార్యకలాపాలను ప్రారంభించటం సంతోషంగా ఉందని లుపిన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక సంతపేట పాఠశాలలో సంస్థ ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తమ సంస్థ కార్యకలాపాలను రెటింపు చేయటంలో భాగంగా రాష్ట్రంలోని విజయవాడలో తొలి శాటిలైట్ ల్యాబ్ ని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో అధిన-నాణ్యతా ప్రమాణాలతో పరీక్షలకు చేసి ఫలితాలు వెల్లడించటం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా డయాగ్నోస్టిక్స్ వ్యవస్థను మరింత చౌకగా, అత్యధికమైన ఖచ్చితత్వంతో వ్యాప్తిం చేందేలా చేయటమే తమ సంస్థ ద్యేయమన్నారు. ఇప్పటికే తమ సంస్థకు దేశవ్యాప్తంగా 27 లేబరేటరీస్, 410కిపైగా సేకరణగా కేంద్రాలు ఉన్నాయన్నారు. అత్యాధునికమైన సాంకేతికతో సమర్ధవంతమైన శిక్షకులలతో చేసే పరీక్షలు అధికశాతం ఖచ్చితత్వాన్ని కలిగి ఉంటాయన్నారు. సకాలంలో వ్యాదులను గుర్తిస్తే బాధితులు వ్యాధులద్వారా ప్రాణాలను పొగొట్టుకోకుండా ముందుగానే జాగ్రత్తగా ఉండవచ్చన్నారు. అనేక రకాల వైద్యాలకు ఇ లా ్యబ్ రిపోర్ట్స్ ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అత్యంత నమ్మకమైనతమ సంస్థలో నాలుగు ల్యాబ్‌లకు ఎన్‌ఏబిఎల్ గుర్తింపును పొందంటం జరిగిందన్నారు. త్వరలోనే నెల్లూరు, తిరుపతి, గుంటూరులల్లో తమ శాఖలను ప్రారంబిస్తామన్నారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**ఆత్మకూరు,మే25ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమ ఆర్థిక సహాయం మంజూరు చేయించాలని కోరిన పలు వురు బాధితులకు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి 15.20లక్షలు మంజూరు చేయించి గురు వారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో వారికి మంజూరైన నగదు చెక్కులను అందజేశారు. చేజర్ల మండలం పాడేరుకు చెందిన చిన్నారి సుహానాకు కిడ్నీ సంబంధిత వ్యాధితో అనంతరం ఇన్‌ఫెక్షన్ కారణంగా వైద్యచికిత్సల నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చయ్యాయి. ఈక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు ఆకుటుంబ పరిస్థితిని శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాప పరిస్థితిని తెలుసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 6లక్షలు మంజూరు చేయించి మంజూరైన చెక్కును గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. మాముదూరుకు చెందిన ఆముదం హజరత్‌రెడ్డికి 1.40లక్షలు, ఆత్మకూరు మున్సిపాల్టీకి చెందిన నాగులపాటి ప్రవీణ్‌రెడ్డికి 3.80లక్షలు, చల్లా మధుసూధన్‌రెడ్డికి 4లక్షలు సిఎం నిధి ద్వారా చెక్కులు మంజూరు కావడంతో వాటిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి మెరుగైన వైద్యం అందజేస్తున్నారని దాంతోపాటు ఇంకా ఆరోగ్య సమస్యలున్నవారికి ముఖ్య మంత్రి సహాయనిధికింద అందుకోవడం అభినందనీమన్నారు.

# సంక్షేమ సారధులను సత్కరించుకోవడం ఆనందం



ఆత్మకూరు,మే25ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న సంక్షేమ సారథులైన వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా సత్క రించుకోవడం ఎంతో ఆనందంగాఉందని ఆత్మకూ రు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఎంజిఆర్ సమావేశమందిరంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశచరిత్రలోనే ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఒక్క వాలంటీర్ వ్యవస్థకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎంతో మహోన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన సచివాలయం, వాలంటీర్ వ్యవస్థను తాను గత ఒకటిన్నర సంవత్సరాలుగా చూస్తున్నానని ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరే ప్రతి కుటుంబానికి వాలంటీర్లు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్లను కుటుంబసభ్యులుగా భావిస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వాలంటీర్ల కుటుంబాలకు 5లక్షల రూపాయలు ఆర్థికసాయం అందించి సంక్షేమ సారధులకు ఆయన తోడుగా నిలుస్తున్నారన్నారు. ఈసందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులతో కలిసి సచివాలయాల పరిధిలో సేవా మిత్ర, సేవా రత్న

# క్రికెట్ అకాడమి విద్యార్థుల్ని అభినందించిన చెన్నకేశవనాయుడు

కావలి, మే 25 ప్రభాతవార్త కావలి పట్టణంలోని విట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన క్రికెట్ అకాడమి విద్యార్థుల్ని ఈ అకాడమి సభ్యులు, శ్రీనిధి డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవనాయుడు అభినందించారు. క్రికెట్ అకాడమికి నగదును అందజేశారు. క్రికెట్ నేర్చుకుంటున్న చిన్నారులను పేరుపేరున పలకరించి అభినందించారు. అకాడమి సభ్యులు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరైన సేవాతత్పరుడు చెన్నకేశవనాయుడు ఈ అకాడమికి సహాయ సహకారాలు అందించడం సంతోషంగా వుందన్నారు.



# ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేస్తున్న పాతనేరస్తుడు అరెస్ట్

**ముత్తుకూరు,మే25,ప్రభాతవార్త** ముత్తుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక దొంగతనాలు జరుగుతుండగా జిల్లా కమిషనర్ పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో డిఎస్పీ పర్యవేక్షణలో ఎస్సై శివకృష్ణారెడ్డి,సిబ్బంది తో కలిసి ఈ కేసులను విచారించి 25.04.23 ఉదయం 12గంటలకు ముత్తుకూరులోని నరబహ్మదేవం సెంటర్ వద్ద నేరస్తుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి బంగారు ఆభరణాలు,దొంగలించిన వాహనంను స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఈ కేసును ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని అదేశించడంతో సాంకేతిక పరిజ్ఞానంతో నింధితుడిని అరెస్టు చేశారు.ఈ కేసును చేధించి చాకచక్యంగా ముద్దాయిని అరెస్టు చేయడంలో,దొంగలించిన సొత్తును రికవరీ చేయడంతో ప్రతిభ చూపిన కృష్ణపట్నం పోర్టు ఇన్స్పెక్టర్ శివకృష్ణారెడ్డిని,సిబ్బంది వెంకటరమణ,నాగార్జున,పెంచలయ్య నెల్లూరు డిఎస్పీ వీరాంజనేయరెడ్డి రివార్డులు అందించి అభినందించడం జరిగింది.



# ప్రజల మధ్య సమన్వయం ఉండేందుకే గడగడపకు మన ప్రభుత్వం

**కలువాయి మే 25 ప్రభాతవార్త** ప్రజల మధ్య సమన్వయం ఉండేందుకు వారితో జవాబుదారి తనంగా ఉండేందుకే గడపగడపకు మన ప్రభుత్వంను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పేర్కున్నారు. మండలంలోని మాదన్న గారిపల్లి వెంకటరామరాజుపేట సచివాలయ పరిధిలోని ఆయా గ్రామాలలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి సచివాలయం సిబ్బంది వాలింటరీలతో కలిసి గడగడపకు వెళ్లి సంక్షేమపథకాల ద్వారా లబ్దిదారులు పొందిన లబ్దిని వారికి వివరించారు.అదేవిధంగా గడగడపకు మన ప్రభుత్వం నిర్వహణలో ప్రజల నుండి విశేష స్పందన లబిస్తుందని ప్రతి కుటుంబం కూడా ప్రభుత్వ పరిపాలన పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని రాంకుమార్‌రెడ్డి తెలిపారు. ముం దుగా గ్రామాలకు వచ్చిన ఆయనను నాయకులు కార్యకర్తలు అభి మా నులు ఘనంగా స్వాగతం పలి కారు. ఈకార్యక్రమంలో పార్టీ మం డల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,మాదన్నగారిపల్లి వెంక టరామరాజుపేట సర్పంచ్ దండు నంసింహులు, కండే వెంకటసుబ్బమ్మ,ఎంపిటిసి పామర్తి చెంచమ్మ, నాయకులు, షేక్ మస్తాన్ కండే కృష్ణయ్య, సన్నప నేని



శ్రీనివాసులు నాయుడు, కొమ్మిఅంజయ్య, బొ ల్లి నేనిమదు,సత్యనారాయణ,మస్తానయ్య,అన్ని శాఖల అధికా

# అర్హులందరికీ సచివాలయ సేవలు అందాలి

కోవూరు, మే 25 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించేలా సచివాలయ వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపడమే కాకుండా వచ్చిన అర్జీలన్నిటికీ ఒక ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి సచివాలయంలో రికార్డు రిజిస్టర్ నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. అదేవిధంగా మూమెంట్ రిజిస్టర్లు కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా పోలీసులు కూడా వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో జన్మించిన వారికి ఆధార్ సేవలు అందించేలా సచివాలయ ఉద్యోగులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మండలంలోని పోతిరెడ్డిపాలెం, ఇనమడుగు, గంగవరం గ్రామాల్లో మొబైల్ ఆధార్



కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సేవలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం